ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.05.2025 సమయం: 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ కి సంబంధించి భారత దౌత్య చర్యలో భాగంగా ఏర్పాటు చేసిన అఖిల పక్ష ప్రతినిధి బృందాల విదేశీ పర్యటన ఈరోజు నుంచి ప్రారంభమవుతుంది.
2. జర్మనీ ఛాన్సలర్ గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన Friedrich Merz కి భారత ప్రధానమంత్రి నరేంద్రమోది టెలిఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు.
3. ఈరోజు మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘనంగా నివాళులు అర్పించారు.
4. ముంబైలోని వాంఖేడే స్టేడియంలో ఈరోజు సాయంత్రం ఏడున్నరకు జరిగే మ్యాచ్లో ముంబై ఇండియన్స్ జట్టు - ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆడుతుంది.

**MISRI-DELEGATION**

ఆపరేషన్ సిందూర్ కి సంబంధించి భారత దౌత్య చర్యలో భాగంగా ఏర్పాటు చేసిన అఖిల పక్ష ప్రతినిధి బృందాల విదేశీ పర్యటన ఈరోజు ప్రారంభమవుతుంది. మొత్తం ఏడు ప్రతినిధి బృందాల్లో నాలుగు బృందాలు ఈరోజు బయలుదేరుతున్నాయి. ఈ అఖిల పక్ష ప్రతినిధి బృందాలకు విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ నిన్న ఆపరేషన్ సిందూర్ వివరాలు తెలియజేశారు. Shiv Sena MP Shrikant Shinde నేతృత్వంలోని బృందం UAE, Liberia, Democratic Republic of Congo, Sierra Leone కి ఈరోజు బయలుదేరతాయి. JD(U) MP Sanjay Jha, DMK MP Kanimozhi Karunanidhi నేతృత్వంలోని బృందాలు రేపు బయలుదేరి వెళ్తాయి. Sanjay Jha నేతృత్వంలో ప్రతినిధి బృందం Indonesia, Malaysia, Republic of Korea, Japan, Singapore సందర్శించనుండగా, Kanimozhi నేతృత్వంలోని బృందం Spain, Greece, Slovenia, Latvia Russia సందర్శిస్తుంది. ఈ సందర్భంగా సంజయ్ ఝా మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ సంజయ్ ఝా)

59 మంది సభ్యులతో కూడిన ఏడు అఖిలపక్ష ప్రతినిధి బృందాలు యునైటెడ్ నేషన్స్ భద్రత మండలి సభ్యదేశాలతో సహా 32 కీలకమైన భాగస్వామ్య దేశాలను ఈ నెలాఖరులో సందర్శించనున్నాయి. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా ఎదుర్కొనే విషయంలో భారత్లో ఉన్న జాతీయ ఏకాభిప్రాయం, కృత నిశ్చయం గురించి వారు ఆయా దేశాలకు తెలియజేస్తారు. ఉగ్రవాదాన్ని సమూలంగా రూపుమాపాలన్న సందేశాన్ని ప్రపంచానికి వారు తెలియజేస్తారు. కాగా, సమావేశం అనంతరం ఎంపీ Shrikant Shinde విలేఖరులతో మాట్లాడుతూ....

(BYTE : SHRIKANT SHINDE)

ఎన్.ఎస్.డి.

**జర్మనీ**

జర్మనీ ఛాన్సలర్ గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన Friedrich Merz తో భారత ప్రధానమంత్రి నరేంద్రమోది నిన్న రాత్రి టెలిఫోన్లో సంభాషించారు. తాను ఛాన్సలర్ తో మాట్లాడి శుభాకాంక్షలు తెలియచేశానని, భారత్ - జర్మనీ దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు తాము కట్టుబడి ఉన్న విషయాన్ని తెలియజేశానని నరేంద్రమోది సామాజిక మాధ్యమంలో తెలియజేశారు. ఉగ్రవాదం పై సంయుక్త పోరాటం జరపాలని ఇరువురు నేతలు అంగీకరించారని, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. భారత, జర్మనీ దేశాల మధ్య గత 25 ఏళ్లుగా ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని, ద్వైపాక్షిక సంబంధాలను, పెట్టుబడి, రక్షణ, భద్రత సాంకేతిక పరిజ్ఞాన రంగాల్లో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని ఇరు దేశాల ప్రభుత్వాధినేతలు అంగీకరించారని ఆ ప్రకటనలో వివరించారు.

ఎన్.ఎస్.డి.

రాజీవ్ గాంధీ వర్ధంతి

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ నాయకులు ఢిల్లీలోని మాజీ ప్రధానమంత్రి సమాధి వీరభూమి వద్ద ఆయనకు పుష్పాంజలి ఘటించారు. కాగా, దేశ వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు రాజీవ్ గా నివాళులు అర్పిస్తున్నారు.

ఎన్.ఎస్.డి.

BJP - KHARGE

ఆపరేషన్ సిందూర్ పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను బిజెపి ఈరోజు ఆక్షేపించింది. భారత సాయుధ దళాలను కించపరిచేలా ఖర్గే వ్యాఖ్యలు వున్నాయని బిజెపి ప్రతినిధి సుధాన్షు త్రివేది విమర్శించారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఆయన మీడియాతో

మాట్లాడుతూ... కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కూడా ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. కాగా, కర్నాటకలో నిన్న ఒక కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తూ... పాకిస్తాన్ పై భారత సైనిక చర్య పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణ.

ఎన్.ఎస్.డి.

PM-RAJASTHAN VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు రాజస్థాన్లోని బికనేర్ లో 26 వేల కోట్ల రూపాయలు విలువచేసే ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. రైల్వేలు, రోడ్డు మార్గాలు, విద్యుత్, నీరు, నూతన పునర్వినియోగ ఇంధన రంగాల్లో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 86 జిల్లాల్లో ఉన్న 13 పునరాభివృద్ధి చేసిన అమృత్ రైల్వే స్టేషన్ లకు ప్రారంభోత్సవం చేస్తారు. బికనేర్ - ముంబై ఎక్స్ ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారు. ప్రాంతీయ వాస్తు శిల్పాన్ని ప్రతిబింబిస్తూ ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా 1300 రైల్వే స్టేషన్లలో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారు. పునర్వినియోగ ఇంధన పథకాన్ని పెంపొందించేందుకు ప్రధానమంత్రి అనేక చోట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించనున్నారు.

ఎన్.ఎస్.డి.

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 122వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, కేంద్ర

సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

UK-ISRAEL DIPLOMATIC FREEZE

ఇజ్రాయిల్ తో వాణిజ్య చర్చలను బ్రిటన్ నిలిపివేసింది. ఈ మేరకు ఇజ్రాయిల్ రాయబారిని పిలిచి, తెలియజేసింది. గాజాలో క్షీణిస్తున్న పరిస్థితికి నిరసనగా వెస్ట్ బ్యాంక్ సెటిలర్స్ పై కొత్త ఆంక్షలను విధించింది. కాగా, గాజాపై ఇజ్రాయిల్ సైనిక చర్యలు నీతిబాహ్యమైన చర్యలని, గాజాకు వెళ్లవలసిన సహాయాన్ని నిలిపివేయడం వల్ల భారీ మానవతా సంక్షోభం ఏర్పడిందని బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ ల్యామి అన్నారు. సెటిలర్లపై హింసాకాండ, వారి ఆస్తుల స్తంభన, వారి ప్రయాణాలను నిషేధించడానికి కారకులైన ముగ్గురుపై, నాలుగు కంపెనీలపై బ్రిటన్ ఆంక్షలు విధించింది. కాగా, బ్రిటన్ విమర్శను ఇజ్రాయిల్ ఖండించింది. బాహ్య ఒత్తిడులను పరిగణనలోకి తీసుకొని, తమ భద్రతా విధానాలను మార్చుకోజాలమని ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఇలా ఉండగా, బ్రసల్స్ లో సమావేశమైన యూరేపియన్ యూనియన్ విదేశాంగ మంత్రులు ఇజ్రాయిల్ తో వాణిజ్య ఒప్పందాన్ని సమీక్షించడాన్ని ఒప్పుకున్నారు. యూరోపియన్ యూనియన్ ఇజ్రాయిల్ కు అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. 32 శాతం వస్తువుల వాణిజ్యం ఇజ్రాయిల్ తో జరుగుతుంది.

ఎన్.ఎస్.డి.

BALOCHISTAN-PASHTUN GENOCIDE

పాకిస్తాన్ ప్రభుత్వం వజిరిస్తాన్లో pashtun ల సామూహిక ఊచకోతకు పాల్పడిందని బలూచిస్తాన్ మానవ హక్కుల సంఘం Baloch Yakjehti Committee (BYC) ఆరోపించింది.

పౌరుల ఇళ్ల పైన డ్రోన్ దాడులు, పిల్లల ఊచకోతను, ఉత్తర వజీరిస్తాన్లో పష్టూన్ మారణ హోమాన్ని తాము ఖండిస్తున్నట్లు ఈ సంఘం ఒక ప్రకటనలో తెలియజేసింది. pashtun భూభాగంలోని ప్రజలను ప్రభుత్వం అణచివేతకు, హింసాకాండకు గురి చేస్తోందని, గత అనేక దశబ్దాలుగా సైనిక పరమైన హింసను తాము ఎదుర్కొంటున్నామని సంస్థ పేర్కొంది.

ఎస్.ఎస్.డి.

**IPL CRICKET:**

ఐపీఎల్ క్రికెట్లో నిన్న రాత్రి ఢిల్లీలో జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ జట్టు - చెన్నై సూపర్ కింగ్స్ ను ఆరు వికెట్ల తేడాతో ఓడిచింది. 108 పరుగుల విజయ లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ జట్టు కేవలం 17.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి చేరుకుంది. ఈరోజు ముంబైలోని వాంఖేడే స్టేడియంలో సాయంత్రం ఏడున్నరకు జరిగే మ్యాచ్లో ముంబై ఇండియన్స్ జట్టు - ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆడుతుంది.

ఎస్.ఎస్.డి.

**FSSAI FRUITS WAX**

పండ్లను కృత్రిమంగా పండబెట్టేందుకు అక్రమంగా రసాయనాలను వినియోగించడాన్ని నిరోధించేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తనిఖీలను ముమ్మరం చేయాలని, ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలని, భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ సూచించింది. పండ్లకు రసాయనిక రంగులు పూయడం, నిషిద్ధమైన, అక్రమమైన మైనం పూత పూయడంపై కూడా చర్య తీసుకోవాలని ప్రాధికార సంస్థ రాష్ట్రాలను హెచ్చరించింది. అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ఆహార భద్రత కమిషనర్లు, ప్రాంతీయ డైరెక్టర్లు పండ్ల మార్కెట్లు, మండిల వద్ద గట్టి నిఘా వేసి ఉంచాలని క్యాల్షియం కార్బైడ్ వంటి అక్రమ రైపెనింగ్ రసాయనాల వినియోగాన్ని నిరోధించాలని పిలుపునిచ్చారు.

ఎస్.ఎస్.డి.

**MISRI-DELEGATION**

The first all party delegation out of the seven set up for India's diplomatic outreach on Operation Sindoor abroad will depart today for four countries. The delegation led by Shiv Sena MP Shrikant Shinde will embark for UAE, Liberia, Democratic Republic of Congo and Sierra Leone today. Two delegations led by JD(U) MP Sanjay Jha and DMK MP Kanimozhi Karunanidhi will leave tomorrow. While Sanjay Jha led delegation will visit Indonesia, Malaysia, Republic of Korea, Japan and Singapore and Kanimozhi led delegation will visit Spain, Greece, Slovenia, Latvia and Russia. The multi-party delegations will project the country's national consensus and resolute approach to combating terrorism in all its forms and manifestations with India's strong message of zero tolerance against terrorism. Foreign Secretary Vikram Misri yesterday briefed the members of the three delegations at the Parliament House in New Delhi.

Talking to media after the meeting, Shrikant Shinde said, his delegation was briefed about past terror attacks in India and how Pakistan has been promoting cross border terrorism in the country.

**(BYTE : SHRIKANT SHINDE)**

**https://x.com/ANI/status/1924795391205376492**

Leader of another delegation Sanjay Jha said, during their visit to five nations they will highlight Pakistan's decades of sponsorship of terrorism in India and how terror incidents in other countries have been traced to Pakistan. He said, India has set up a new normal in its action against terrorism.

(BYTE : SANJAY JHA)

**REV PM AMRIT BHARAT STATIONS (with V/C)**

The stage is all set for the inauguration of 103 Amrit Bharat Stations tomorrow with modern amenities. Prime Minister Narendra Modi will inaugurate the stations from Bikaner, Rajasthan. These stations have been upgraded and redeveloped under the Amrit Bharat Station Scheme as city centres, showcasing regional culture and heritage.

**<><><>**

Prime Minister Narendra Modi has paid tributes to former Prime Minister Rajiv Gandhi on his death anniversary today. Congress President Mallikarjun

Kharge and senior Congress leader Rahul Gandhi also paid homage to the former Prime Minister at Vir Bhumi in New Delhi. The day marks the 34th death anniversary of Rajiv Gandhi.

**<><><>**

Prime Minister Narendra Modi spoke with German Chancellor Friedrich Merz yesterday and exchanged views on regional and global developments, asserting the two countries stand united in the fight against terrorism. In a statement, Ministry of External Affairs said that during the telephone conversation, the two leaders reiterated their shared commitment to combating terrorism in all its forms.

**<><><>**

**DAY IPL CRICKET**

In IPL T20 Cricket, Mumbai Indians will face Delhi Capitals at Wankhede Stadium today. The match is scheduled to begin at 7:30 p.m. local time.

With an 85 per cent chance of rain, weather remains a major concern, and the Duckworth-Lewis-Stern (DLS) method could be needed to determine the result.

Yesterday, Rajasthan Royals defeated Chennai Super Kings by six wickets at Arun Jaitley Stadium in New Delhi. Chasing a target of 189, Rajasthan reached the total with 17 balls to spare.

**FSSAI FRUITS WAX**

The Food Safety and Standards Authority of India (FSSAI) has urged all States and Union Territories to intensify inspections and carry out special enforcement drives to curb the illegal use of non-permitted fruit ripening agents, as well as the colouring and coating of fruits with synthetic colours or non-permitted wax. In a notification, the FSSAI urged the Commissioners of Food Safety of all States and Union Territories, as well as the Regional Directors of FSSAI, to maintain strict vigilance over fruit markets and mandis, in order to curb the illegal use of ripening agents such as calcium carbide. FSSAI also urged all Food Business Operators to adhere to the Standard Operating Procedures to ensure safe and compliant ripening practices. The Authority reiterated that any violation of norms will lead to strict penal action under the FSS Act, 2006.